



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 13 డిసెంబర్ 2025 | 11 పేజీలు






# వామ్మో.. చలి పంజా..!



సూర్య గంభీరావుపేట

మండలంలో గత వారం రోజులుగా చలి పంజా విసురుతోంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. గంభీరావుపేట మండలంలో 10.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం సాయంత్రం వేళల్లో చలి పెరుగుతుండడంతో ఇళ్ల నుండి జనం బయటకి రావాలంటే జంకుతున్నారు. ఉదయం 10 గంటలకు కూడా చలి ప్రభావం ఎక్కువగా ఉండడంతో ప్రజలు గజగజా వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలి వేస్తుండడంతో వృద్ధులు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. వెచ్చటి వస్త్రాలు, దుప్పట్లు కప్పుకొని ముసుగు తీయని పరిస్థితి గ్రామాల్లో నెలకొంది.

- ఇళ్ల నుండి బయటకు రావాలంటే జంకుతున్న జనం
- గంభీరావుపేటలో 10.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- నారు మడులపై ప్రభావం

2లో

### శుక్రవారం సభతో

# మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగ న్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్ర వారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవ గాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిం చామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్త హీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, (మిగతా 2లో)



### కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు

# త్వరగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - సుల్తానాబాద్‌లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

సూర్య - సుల్తానాబాద్



అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టర్ సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని పుం పాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించి అధికారులకు (మిగతా 2లో)

### గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా

# 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

### - కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14, 2025న జరగనున్న రెండవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, (మిగతా 2లో)

# రాబోయే ఎంపీటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో 50 ఏళ్లు దాటిన వారు టికెట్ ఆశించవద్దు

- కరీంనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేయమని సీఎం ఆదేశించారు...
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.
- కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు



**సూర్య కరీంనగర్**

రాబోయే జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో 50 ఏళ్లు దాటిన వారు టికెట్ ఆశించవద్దు అని, కరీంనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేయమని సీఎం తనను ఆదేశించారని. .కరీంనగర్ జిల్లాలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయాన్ని సాధించినట్లు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. శుక్రవారం మైత్రి హోటల్‌లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రౌండ్ స్థాయిలో కృషి చేయడంతో 11 గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారని, ఇది నియోజకవర్గ చరిత్రలో కొత్త రికార్డని పేర్కొన్నారు. అభ్యర్థుల విజయం కోసం తాను వ్యక్తిగతంగా కాళ్లకు బల్పం కట్టుకొని గ్రామా లన్నీ తిరిగానని తెలిపారు.ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ –బిజెపి మధ్య చీకటి ఒప్పందం స్పష్టంగా కనిపించిందని, ఒకరు పోటీ చేసే చోట మరొకరు పోటీ చేయక పోవడం ప్రజలు గమనించారని రాజేందర్ రావు ఆరోపించారు. ఇసుక, గ్రానైట్ మాఫియాలతో కలిసి రెండు పార్టీల నేతలు విచ్చలవిడిగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో వచ్చిన విజయోత్సాహంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేస్తానని, 50 సంవత్సరాలు దాటిన వారు రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సి పల్ ఎన్నికల్లో టికెట్ ఆశించవద్దని యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని రాజేందర్ రావు అన్నారు.. పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా, వెన్ను దన్నుగా నిలుస్తానని హామీ ఇచ్చారు.విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ సర్పంచ్ అభ్యర్థి ఎలమట్ల హరీష్‌కు ఓటర్ల నిరాజనం

- ఉప సర్పంచ్‌గా గ్రామంలో చేసిన అభివృద్ధిని చూసి హరీష్ ను అభినందిస్తున్న ప్రజలు
- యువ నాయకత్వాన్ని కోరుకుంటున్న గ్రామస్థులు
- ఉంగరం గుర్తు వైపు ఆకర్షితులవుతున్న ఓటర్లు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య బీర్పూర్**

మండల కేంద్రమైన బీర్పూర్ సర్పంచ్ అభ్యర్థి ఎలమట్ల హరీష్ కు ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న ఎలమట్ల హరీష్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండే ఎలమట్ల హరీష్ కు ఉప సర్పంచ్ గా పని చేసి తన దైన శైలిలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపినట్టు గ్రామస్థులు అనుకుంటుండగా వాడ వాడలా ప్రచారంలో ఓటర్ల అభినందనలు అందుకుంటున్నాడు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగిడిన హరీష్ ఉప సర్పంచ్ గా ఒక పర్యాయం కొనసాగి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ గా బరిలో నిలిచాడు. ఆయనకు ఉంగరం గుర్తు కేటాయించగా ఓటర్లు ఉంగరం గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే ఎలమట్ల హరీష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు ఆయనకు ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు అత్యంత సన్నిహితుడైన ఎలమట్ల హరీష్ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దుతా అని ఓటర్లకు



వివరిస్తూరీ ప్రచారంలో దూసుకుపోతున్నారు . బీర్పూర్ రోళ్ళ వాగు ప్రాజెక్టును లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని రెండింటినీ కలుపుతూ ఒక పర్యటక కేంద్రంగా బీర్పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఓటర్లకు వివరిస్తున్నారు. రైతులకు పంటల సాగు కోసం పిల్ల కాలువలను, ఫీడర్ కాలువలను పూడిక తీయించి, చెరువులు నింపించి, ఆయకట్టు చివరి భూముల వరకు పంటల సాగుకు సరిపడా నీళ్లు అందిస్తానని రైతులకు హామీ ఇస్తున్నారు. నిరుద్యోగుల కోసం గ్రామంలో ఉన్న గ్రంథాలయాన్ని నూతన ఫర్నిచర్ ఏర్పాటు చేసి కాంపిటీషన్ పరీక్షలకు అవసరమయ్యే సామగ్రిని పుస్తకాలను ఏర్పాటు చేస్తానని యూత్ కు వివరిస్తున్నారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా బతుకమ్మ ఘాటును బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేస్తానని, విద్యాపరంగా ప్రభుత్వ పాఠశాలలో కావలసిన సామాగ్రిని, అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టి తీసి వెళ్లి నిధులు మంజూరు చేపిస్తాన న్నారు. గ్రామంలో ఓపెన్ జిమ్, వాకింగ్ గ్రౌండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని, ప్రతి సంవత్సరం యువకుల కోసం క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తానన్నారు. బీర్పూర్ లో గల ప్రధాన సమస్య శాంతి స్థూపం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకు నా వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ప్రతి వీధికి సిసి రోడ్లను వాటర్ సమస్య ఉన్న చోట బోరింగులకు మోటార్లను, ప్రతి వీధికి డ్రైనేజీని ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామపంచాయతీకి సంబంధించి ప్రతిఫండ్ ప్రజల సమక్షంలో గ్రామ అభివృద్ధి కోసం వినియోగిస్తానని హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. యువకునిగా ప్రజాసేవ కోసం అహర్నిశలు పరితపిస్తున్న ఎలమట్ల హరీష్ కు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా

(మొదటి పేజీ తరువాయి)

5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు, శంకరపట్నం మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించ బడింది.ఈ ఉత్తర్వులు 12-12-2025 శుక్రవారం సాయంత్రం 5:00 గంటల (17:00 hrs) నుండి తేదీ: 14-12-2025 ఆదివారం రాత్రి 11:59 గంటల (23:59 hrs) వరకు అమలులో ఉంటాయి.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో ఆర్%డ%బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ఎంపిడిఓ కార్యాలయ కాంపౌండ్ వాల్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి వరకు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి వద్ద అవసరమైన డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ పాత భవనాలను వెంటనే తొలగించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆర్%డ%బీ డి.ఈ. రవికిరణ్ ,ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వామ్మో... చలి పంజా..!

**సూర్య గంభీరావుపేట**

చలి ఎక్కువగా ఉండడంతో గ్రామాల్లో ప్రజలు చలి మంటలు వేసుకుంటున్నారు. శ్వాసకోస వ్యాధులతో ఇబ్బంది పడేవారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జలుబు దగ్గు ఆయాసంతో ఆసుపత్రుల పాలవుతున్నారు. చలి ప్రభావంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.

**- నారు మడుల పై ప్రభావం**

రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడిప్పుడే రైతులు నార్లు పోసుకుంటున్నారు. నారుమడులపై చలి ప్రభావం చూపుతోందని ఎదుగుదల లోపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు.ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవితా కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు.ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ.ఎన్.సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 13 డిసెంబర్ 2025




# ప్రచారంలో దూసుకుపోతున్న మట్ట వెంకటేశ్వర రెడ్డి

**- అభివృద్ధి చెందాలంటే వెంకటేశ్వర్ రెడ్డి గెలవాలి - గ్రామ ప్రజలే నా బలం**

**- మండల సర్పంచ్ అభ్యర్థిగా వెంకటేశ్వర రెడ్డి - స్పానర్ గుర్తుకు ఓటెయ్యండి**

**సూర్య, ముస్తాబాద్**

మండలం మేజర్ గ్రామపంచాయతీ బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మట్ట వెంకటేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన ఆయనకు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు.గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం.అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు.స్పానార్ (పాన) గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో సర్పంచ్‌గా గెలిచి ప్రతి వాడాలో చెక్కు చెదారని రోడ్లు, వాటర్ ట్యాంక్లు నిర్మాణం, బస్టాండ్ నిర్మాణం, నీటికి కరువు సమయంలో గ్రామ ప్రజల ఆరిగోసలు పడుతుంటే ఇబ్బందిని చూసి తట్టుకోలేక తన సొంత



పొలాన్ని ఎండబెట్టి నీటినందించి కరువును తీర్చినానని, ఇంటింటికి నల్ల కలెక్షన్ అందించానని, ఎలాంటి పదవులు ఆశించలేదని,ఊరు సమస్య తన సమస్యగా భావించిన వ్యక్తిగా,అనుభవం ఉన్నా వ్యక్తిగా తనను మరోసారి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ముస్తాబాద్ మండలాన్ని జిల్లాలో ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ముస్తాబాద్ మండల ప్రజలు మరోసారి తనకు అవకాశాన్ని ఇచ్చి చూడాలని కోరారు.

# 200 మందితో ఎన్నికల పోలీసు బందోబస్తు

**- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - 163 బిఎన్ఎస్ఎస్ (144 సిఆర్‌పిసి) విధింపు**

**- బోయినపల్లి ఎస్సై నేరెళ్ల రమాకాంత్**

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలంలో రెండవ విడత ఎన్నికలు తేదీ 14-12-2025 (ఆదివారం) రోజున నిర్వహించబడుతున్నది. కావున దానికోసం ప్రచారాలు శుక్రవారం సాయంత్రం 05.00 గంటలకు ముగుస్తున్నవి. సాయంత్రం 05.00 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రచారాలు చేయరాదు, ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినచో వారిపైన ఎన్నికల నిబంధన ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి అనుచరులు, మద్దతుదారులు ఎవరైనా ఓటర్లను డబ్బులు, మద్యం, బహుమతులు, వివిధ రూపేనా ప్రలోభ పెట్టడం కాని భయపెట్టడం కాని చేసిన వారిపైన ఎలక్షన్ నిబంధన ప్రకారం మరియు బిఎన్ఎస్ వివిధ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొనబడతాయి. అలాగే ఎన్నికల రోజున పోలింగ్



స్టేషన్ చుట్టూ 100 మీటర్ల లోపు మరియు 200 మీటర్ల లోపు మార్కింగ్ చేయడం జరుగుతుంది, ఎవరైనా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సిఆర్‌పిసి) సెక్షన్‌ను ఉల్లంఘించిన వారి పైన కఠిన చర్యలు తీసుకొనబడతాయి. ఎలక్షన్లు సజావుగా జరగడం కోసం రౌడీ షీటర్‌లను గ్రామాలలో ఇబ్బందులను సృష్టించే వ్యక్తులను బెల్ట్ షాప్ యజమానులను బైండోవర్ చేయడం జరిగింది. బైండోవర్ అయిన వ్యక్తులు ఎవరైనా అలజడులు, గొడవలు, గలాటలు సృష్టించిన వారి పైన కేసులు నమోదు చేసి లక్ష రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుంది. సుమారు 200 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది, కావున మండల ప్రజలందరూ ఎన్నికలు శాంతి యుతంగా సాగేతందుకు ఎన్నికల అధికారులకు, పోలీస్ వారికి సహకరించాలని బోయినపల్లి ఎస్సై నేరెళ్ల రమాకాంత్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## అయ్యప్ప మహా పడిపూజలో ప్రభుత్వ విప్

**- చందుర్తిలో ఘనంగా అయ్యప్ప సామూహిక పడిపూజ**

**- స్వామివారి నామస్మరణతో మారుమోగిన గ్రామం**

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గచ్చుబావి ఆవరణలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో అయ్యప్ప మహా సామూహిక పడిపూజ శుక్రవారం రోజున ఘనంగా జరిగింది. గూడెం గుట్ట గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచారి కర కరణం లాచే భవ్యమైన దివ్యమైన మహా పడిపూజ జరగ గా భజన మండలి కళాబృందం పాలపించిన సంకీర్తనలు స్వామివారి నామస్మరణలతో పూజా కార్యక్రమము అంగ రంగ వైభవంగా జరిగింది. మహా పడిపూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అలాగే చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై రమేష్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము సామూహిక పడిపూజ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు మేడిశెట్టి రాజు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పులి సత్యం, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, అయ్యప్ప దీక్ష గురు స్వాములు, భక్తులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**సూర్య,వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లె గ్రామానికి చెందిన వనపర్తి మహేందర్ అకాల మరణాన్ని చింతిస్తూ అతని కూతురు పేరుపై రెండు లక్షల రూపాయల ఫిక్స్ డ్ బాండ్‌ను పదవ తరగతి మిత్రులు, సుభాష్, రెడ్డి యూత్ క్లబ్ సభ్యులు సింగపూర్ మిత్రమండలి బృందం శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. 2 లక్షల రూపాయల ఫిక్స్ డ్ బాండ్‌ను అందించిన గ్రామస్తులకు మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజి ఉప సర్పంచ్ నల్ల సతీష్ రెడ్డి, సుభాష్ యూత్ అధ్యక్షులు విక్కుర్తి సాయి,అయిత వెంకన్న,కొట్టాల కార్తీక్, మిట్టపెల్లి సునీల్,సుదవేని నరేష్,బూర శివ,బండి అనిల్ తదితరులున్నారు.

## సుద్దాల పత్తి మిల్లులో అగ్నిప్రమాదం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేటమండలంలోని సుద్దాల గ్రామంలో కావేరి కాటన్ మిల్లులో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.మిల్లులో పత్తి నుండి విత్తనాలను వేరేచేస్తున్న క్రమంలో మిషిన్లో మంటలు చేలరేగాయి. మంటలు వ్యాపిస్తున్న తరుణంలో అప్రమత్తమైన మిల్లు సిబ్బంది మంటలను ఆర్పివేసే ప్రయత్నంచేశారు. వెంటనే వేములవాడ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా సమయానికి అక్కడికి చేరుకున్నారు. ఎగిసి పడుతున్న మంటలను చల్లార్చుడంతో పెనుప్రమాదం తప్పింది. మిల్లులో పెద్దగా ఆస్థి నష్టం ఏమి జరగలేదని మిల్లు యజమానులు పేర్కొన్నారు.

## నూతన సర్పంచ్ పాలకవర్గాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సత్కారం

**సూర్య, వేములవాడ**



వేములవాడ నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన పలు గ్రామాల సర్పంచులు, పాలక వర్గం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతంగా గెలుపొందిన సర్పంచులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

## కాంగ్రెస్ గూటికి కొడుముంజ ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్

**- కండువాతో స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య,వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో నూతంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వేముల నాగరాజ్,మాజీ సర్పంచ్ పెద్ది నవీన్‌లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతనంగా ఎన్నికైన కొడుముంజ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘింస్తే చర్యలు తప్పవు

**- సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి**

**సూర్య, తంగళ్లపల్లి**



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,ఎన్నికల సమయంలో హెూల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై,కొనుగోలు చేసిన వారిపై నిఘా కఠినతరం చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనిఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 90 కేసుల్లో 1337 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని,ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని,ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## మోర లక్ష్మీ రాజంను భారీ మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల భూపతి**

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి గ్రామంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా మోర లక్ష్మీ రాజం ఎన్నికల ప్రచారం వాడవాడలా పెద్ద ఎత్తున జరిగింది. ఈ ప్రచారంలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల భూపతి మాట్లాడుతూ తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మోర లక్ష్మీ రాజం ను గెలిపించాలని, గ్రామ ప్రజలకు సేవ చేయడానికి మొర లక్ష్మీ రాజం రిమోట్ గుర్తుతో మీ ముందుకు వస్తున్నారని,ఆరవ నెంబర్ రిమోట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 13 డిసెంబర్ 2025



## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల అర్బన్**



రెండవ విడత జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, ఎలక్షన్ అబ్జర్వర్ జి. రమేష్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు1531 (పీవో- ప్రిసైడింగ్ ఆఫీసర్స్), ఇతర పోలింగ్ అధికారులు 2031 (ఏపివో)లను రెండవ విడత కొరకు కేటాయించినట్లు తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 7 మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు.

## కోనాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థి ఏనుగుల మల్లేష్‌కు జన నీరాజనం

**- గ్రామంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ - యువ నాయకత్వాన్ని కోరుతున్న గ్రామస్థులు**

**- బ్యాటు గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు**

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలం కోనాపూర్ సర్పంచ్ అభ్యర్థి ఏనుగుల మల్లేష్‌కు ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. యువ నాయకత్వాన్ని కోరుకుంటున్న గ్రామస్థులకు యువరైతుగా రైతుల కష్టాలు తెలిసిన ఏనుగుల మల్లేష్ ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి గత కొద్ది సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు అత్యంత సన్నిహితుడైన ఏనుగుల మల్లేష్ గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని చూసి మల్లేష్ సర్పంచ్‌గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కోనాపూర్ సర్పంచ్ స్థానం జనరల్‌కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండే ఏనుగుల మల్లేష్ సర్పంచ్ గా బరిలో నిలిచాడు. ఆయనకు బ్యాటు గుర్తు కేటాయించగా ఓటర్లు ఆ గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే ఏనుగుల మల్లేష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు ఆయనకు ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు. 7,8,9,10 వార్డులలో ప్రధాన రహదారికి ఇరు వైపులా అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం, గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, తాతమ్మకుంట సుందరీకరణ, హైమాస్ లైట్లు ఏర్పాటు,ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పి సందర్శకులను ఆకర్షించడం వంటివి చేపడతానని గ్రామస్థులకు హామీ ఇస్తున్నారు. గ్రామంలో మైకుల ద్వారా నిత్య జనగణమన, టెంపుల్ బెల్స్ ఏర్పాటు చేయడం, మహిళా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ప్రచారం చేస్తూ పలువురిని ఆకర్షిస్తున్నారు. వినూత్నంగా దయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహించడం, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం పటిష్టంగా అమలు చేయడం, కోనాపూర్ బస్టాం డ్ పునరుద్ధరణ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి యువకుల దేహదారుడ్యానికి తోడ్పాటు ఇవ్వడం, గ్రామసభల ద్వారా సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపించడం చేస్తానని వాడ వాడలా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ నిధులు వినియోగంపై పారదర్శకత ప్రదర్శించడం, స్మశాన వాటిక వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేసి మంచి నీటి సౌకర్యం కల్పించడం వంటి సరికొత్త హామీలు ఇస్తానని ప్రచారం చేస్తూ ఓటర్ల ప్రశంసలు పొందుతున్నారు. గ్రామపంచాయతీ నిధులను వార్షిక ఖర్చులను పారదర్శకంగా నిర్వహిస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు మధ్యలో దళారులు లేకుండా చేరవేస్తానని హామీ ఇస్తూ ముందుకు పోతున్న ఏనుగుల మల్లేష్‌కు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్‌గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్‌పై వైద్యాధికారులకు శిక్షణ

**సూర్య జగిత్యాల**

జిల్లాలో నిర్వహిస్తున్న హ్యూమన్ పాపిలోమా వ్యాక్సినేషన్ కార్యక్రమం యొక్క శిక్షణ శిబిరం వైద్యాధికారులు, ఫార్మసీ ఆఫీసర్ల శిక్షణతో శుక్రవారం ముగిసినది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ పీ వీ వాక్సినేషన్ యొక్క పబ్లిక్ హెల్త్ ప్రాముఖ్యత గురించి ప్రజలకు విపులంగా వివరించాలని తెలిపారు.ప్రజారోగ్యం దృష్ట్యా హెచ్ పీ వీ వాక్సినేషన్ ఎందుకు అత్యంత కీలకమో వివరించారు. ముఖ్యంగా 14 సంవత్సరాల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ ప్రివెన్షన్, హెచ్ పి వి వల్ల వచ్చే ప్రీ క్యాన్సర్స్ లీసన్స్ నియంత్రణ, భవిష్యత్తులో మహిళల ఆరోగ్య భద్రత, చికిత్స వ్యయ భారాన్ని తగ్గించడం, దేశంలో సర్వైకల్ క్యాన్సర్ ద్వారా వచ్చే మరణాలను తగ్గించే కీలకమైన పబ్లిక్ హెల్త్ ఇంటర్వెన్షన్ అని తెలియచేశారు. సమాజంలో అవగాహన, ఎర్లీ వాక్సినేషన్, తల్లిదండ్రుల పాత్ర అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాస్ హెచ్ పి వి వ్యాక్సినేషన్ క్యాంపె యిన్ గురించి ముఖ్య విషయాలను వివరిం చారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే సర్వైకల్ క్యాన్సర్, జననేంద్రియాలపై పులిపిర్లు, ఇతర హెచ్ పీ వీ క్యాన్సర్లు పై వ్యాక్సిన్ ఇచ్చే రక్షణను వివరించారు. 14 సంవత్సరాల బాలి కలకు సింగిల్ డోస్ షెడ్యూల్, కోల్డ్ చైన్ మెయింటెనెన్స్, డ్యూ లిస్ట్ నిర్వహించడం ద్వారా, ఎ ఈ ఎఫ్ ఐ నిర్వహణ, మైక్రో ప్లానింగ్, మరియు 100% ప్రగతి సాధించడానికి సమ న్వయ చర్యలను వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది కలిసి పనిచేస్తే ఈ క్యాంపెయిన్‌ను విజయవంతంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు14 రోజులు ఇంటింటి సర్వే చేసి శరీరంపై స్పర్శ లేనీ ఎర్రనీ రాగి రంగు, గోధుమ రంగు మచ్చలు ఉన్నట్ల యితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయ వలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉప వైద్యా ధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్, వైద్యాధికారులు ఫార్మసీ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాము తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం రోజున దరూర్ క్యాంప్‌లో ఈవీఎంలను భద్రపరిచిన గోదామును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేసినారు. ప్రతి నెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్‌లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏవో హకీమ్, ఎలెక్షన్ సూపరిండెంట్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్సై జి. మహేష్**

**- మండలంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**సూర్య ధర్మపురి**



ఈ నెల 17న జరగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ధర్మపురి ఎస్సై మహేష్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘుచందర్ సూచనల మేరకు ధర్మపురి సర్కిల్ సీఐ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో కలిసి నేరెళ్ల, రాయపట్నం గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలందరూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్, ఎస్సై గొల్లపల్లి కృష్ణా సాగర్ రెడ్డి, బుగ్గారం ఎస్సై సతీష్, ధర్మపురి ఎస్సై 2 రవీందర్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "సర్పంచ్" గా అవకాశం ఇవ్వండి.

**- "సేవకురాలిగా " పనిచేస్తా...**

**- "తక్కల్లపల్లి ను "ఆదర్శ గ్రామం" గా తీర్చిదిద్దుతా...**

**- తక్కలపల్లి సర్పంచ్ అభ్యర్థిని చీకట్ల లత ఆంజనేయులు**

**సూర్య మల్యాల**




సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇవ్వండి, సేవకురాలిగా పని చేస్తానని మల్యాల మండలం తక్కలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిని చీకట్ల లత ఆంజనేయులు అన్నారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చివరిరోజు కావడంతో ఆమె గడపగడపకు వెళ్లి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. మీరంతా ఆశీర్వదించి తనను సర్పంచ్‌గా గెలిపించిన వెంటనే గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు, వీధిలైట్లు, ఇంటింటికి మంచినీటి సౌకర్యంతో పాటు గ్రామంలో మౌలిక వసతులు అనేక సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలోని మహిళలు, యువకులు. వృద్ధులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి, జగిత్యాల జిల్లాలోనే ఆదర్శంగా గ్రామం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయండి

## - కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులను గెలిపించండి - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా శుక్ర వారం రోజున మండలంలోని ఐతరాజుపల్లి, భూపతి పూర్, నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి, కందు నూరుపల్లి, నారాయణపూర్ మరియు చిన్న బొంకూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థుల బ్యాలెట్ నమూనాలతో ఇంటింటికి



తిరుగుతూ ఓటు వేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఐతరాజుపల్లి గ్రామంలోని రామాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాదిరిగా అనేక హామీలను నెరవేర్చుతూ ప్రజల ముంగిటకు తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామాలలో పక్కా ప్రణాళిక కార్యాచరణతో ప్రజలు కోరిన పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. మాట తప్పే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిక్షాటన లేని నగరంగా తీర్చిదిద్దడానికి సహకరించండి

## - జిల్లా అదనపు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని:**

బిక్షాటన లేని నగరంగా రామగుండంను తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. స్మైల్ ప్రాజెక్ట్ (సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిడ్యువల్స్ ఫర్ లైవ్లిహుడ్ ఎంటర్ ప్రైజెస్) నిర్వాహక సంస్థ శ్రీ వినాయక విమెన్ (అర్బన్) థ్రిఫ్ట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా అమలవుతున్న ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా యాచక వృత్తిలో ఉన్న వారిని గుర్తించి



పునరావాసం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో గోదావరిఖని తిలక్ నగర్ డౌన్ లో స్మైల్ ప్రాజెక్ట్ పునారావాస కేంద్రం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంలో ఉచిత వసతి, మూడు పూటలా ఉచిత భోజనం, ఆసక్తి ఉన్న వారికి వివిధ అంశాలలో శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతున్నదని చెప్పారు. వికలాంగులు, అనాధలు, నిరాదరణకు గురైన వారు యాచక వృత్తిలో ఉన్నట్లు గమనిస్తే నేరుగా పునరావాస కేంద్రంలో చేర్పించడం, వీలు కాని పక్షంలో కేంద్ర నిర్వాహకుల ఫోన్ నెంబర్లు 70135 84588, 8639717597కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, మెప్మా టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ మౌనిక, కమ్యూనిటి ఆర్గనైజర్ ఊర్మిళ, రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, స్మైల్ పునరావాస కేంద్ర నిర్వాహకురాలు నూనె లతా మోహన్, నిర్వాహకులు శరత్ మోహన్, మమత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుకు... అన్ని తానై...

## - 15 గ్రామ పంచాయతీలో 11 స్థానాలు కైవసం - జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం

**సూర్య ముత్తారం**

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆదేశాలు, పాటు ఆశీస్సులతో ముత్తారం మండలంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని తానై మండలంలో 15 గ్రామ పంచాయతీలకు గాను 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకున్న ఘనత ఆ నాయకుడికే దక్కుతుంది. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ సర్పంచ్ నుంచి జడ్పిటిసి పదవులను అలంకరించి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎదిగి, కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గురువారం సర్పంచ్ స్థానాలను గెలిపించుటకు హోర్నిశలు పనిచేసిన



ఆ నేత చొప్పరి సదానందం. శ్రమ మాటల్లో చెప్పలేనంత. మండలంలో కొందరు నాయకులు అధిష్టానం సూచించిన అభ్యర్థులకు మద్దతు ఇవ్వకుండా వెన్నుపోటు పొడిచిన, మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు పై కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని తానై మెజార్టీ స్థానాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సహకారంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సదానందం గెలిపించుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు సహకారాలతో వారి సూచనల మేరకు అభ్యర్థులను బరిలో దింపి మండలంలో అధిక స్థానాలను గెలిపించుకున్నమని సదానందం తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పై శీను బాబు పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసిన ప్రజలకు శిరసు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చొప్పరి సదానందం తెలిపారు.

# రామగుండం ఎన్టీపీసీలో ఓపెన్ హౌస్ ఫోరమ్

**సూర్య-గోదావరిఖని**

సంబంధాలను బలోపేతం చేయడానికి, సమ్మిళిత పని సంస్కృతిని పెంపొందించడానికి ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టులో ఉద్యోగుల కోసం అధికారులు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యాజమాన్యం, ఉద్యోగుల మధ్య బహిరంగ సంభాషణకు ఇది ఒక వేదికగా మారింది. ఉద్యోగులు తమ ఆలోచనలు, ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో డిపార్ట్‌మెంట్‌లవారీగా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సెషన్‌కు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత,సీనియర్ అధికారులు, ఉద్యోగులు, యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.



# సర్పంచ్‌గా ఎన్నికైన పల్లె ప్రతిమపివీరావుకు సన్మానం

**సూర్య, సెంటినరీకాలనీ**



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన పల్లె ప్రతిమపివీరావును శాలువా కప్పి ఘనంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సన్మానించి అభినందించారు. అదే విధంగా రత్నాపూర్ గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బాద్రపు ప్రవళిక-ప్రశాంత్‌ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వేగోళపు మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - జడ్జి దుర్గం గణేశ్

**సూర్య-సుల్తానాబాద్**

ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శుక్రవారం విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా



మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జడ్జి గణేష్ పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం అయోష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి పేషంట్లకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తారని, గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ఎప్పటికప్పుడు వాక్సినేషన్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఎజిపి దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, న్యాయవాది సామల రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన వేద వ్యాస పాఠశాల విద్యార్థులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం కేంద్రం లోని వేదవ్యాస ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు శుక్రవారం




పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన జోనల్ లెవెల్ అబాకస్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పలకల అశ్వంత్ రెడ్డి వీరితోపాటు పాల్గొన్న దాదాపు 20 మంది విద్యార్థిని విద్యార్థులు సెకండ్ ప్రైస్, థర్డ్ మరియు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. జోనల్ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కార్యక్రమ నిర్వాహకులు ప్రశంసించారు. రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులను మరియు అబాకస్ ట్రైనర్స్ కల్వల అర్చన, పొట్టాల కావ్యాలను అభినందించిన పాఠశాల కరెస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్, డైరెక్టర్ గుర్రం దివాకర్, ప్రిన్సిపల్ కోట సదయ్య, మెట్టు శ్రీకాంత్, జూపాక సౌమ్య పాల్గొన్నారు.



# ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి చేస్తా

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జడల శ్రీకాంత్

**సూర్య, వీణవంక**

గ్రామ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఉన్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి చేస్తానని హిమ్మత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జడల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ప్రచారం నిర్వహిస్తూ తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలుసు కొని ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో, తన సొంత ఖర్చులతో అభివృద్ధి చేయడానికి ముందుంటానని తెలిపారు. గ్రామంలోని పెద్దలందర్ని




కలుపుకుపోయి సమస్యలను పరిష్కరించడానికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు తమ అమూల్య



మైన ఓటు కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులతో సమావేశమైన డీసీపీ బి.రామ్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి అంతర్గాం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు, ప్రజలు, గ్రామ పెద్దలతో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి వేరువేరుగా సమావేశమయ్యారు. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్గాం మండలంలోని ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు, గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియ మాలు, చేయవలసిన పనులు, చేయకూడని పనులను వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సంయమనం పాటించాలని కోరారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే వెంటనే పోలీసులు సమాచారం అందిం చాలని, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి అనుచరులు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే అట్టి వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు ఉంటాయని డీసీపీ హెచ్చరించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీబీ మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఏస్సై వెంకట్ ఉన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు

### - రోగుల సౌకర్యార్థం - హెల్ప్ డెస్క్ ప్రారంభం

**సూర్య, వేములవాడ**




వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి, హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోగులకు అందించేటువంటి వివిధ పథకాలు సంక్షేమ కార్యక్రమాలు చికిత్సలు కు సంబంధించి అవసరమైన వివరాలు, సహాయం అందించడానికి పానెల్ అడ్వొకేట్లు, పారాలీగల్ వాలంటీర్లతో ఇట్టి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించినటువంటి వివిధ ఆరోగ్య పథకాలు, సదుపాయాలు వాటి వివరాలు తెలుసుకొని ప్రజలు ఉపయోగించుకోవాల్సిందగా కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడిసె సదానందం, డాక్టర్ సంతోష్ చారి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ నయీమ్, జహా షేక్, లోకదాలత్ మెంబర్ ఆడెపు వేణు, ల్యాడ్స్ డిప్యూటీ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, పానల్ అడ్వకేట్, అరుణ పారా లీగల్ వాలంటీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించొద్దు

**సూర్య ఎండపల్లి/వెల్గటూర్**



రెండవ సాధారణ గ్రామపంచా యతీ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి రఘుచందర్ సూచన మేరకు గ్రామాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరుపుకోవాలని ధర్మపురి సిఐ రాంనర్సింహ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంతో సహా, ఎండపల్లి మండల కేం ద్రంతో పాటు రాజారాంపల్లిలో పోలీసు కవాతు నిర్వహించారు. ధర్మపురి సీఐ రాం నర్సింహ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 17 న జరిగే మూడవ విడత ఎన్నిక ల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్, గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, బుగ్గారం ఎస్సై సతీష్, ధర్మపురి 1,ఎస్సై మహేష్, ధర్మపురి 2,ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## హంసిని-ధార్మిక విద్యార్థుల సృజనాత్మకత

### - సైన్స్ ఫెయిర్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని హంసిని, ధార్మిక పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో దాదాపు 200 ప్రాజెక్టులు తయారు చేసి, తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థుల ఉత్సాహం, శోధనా తపన స్పష్టంగా కనిపించింది. సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ విద్యార్థులు రూపొందించిన మోడళ్లను ఆసక్తిగా పరిశీలించారు. వారిలో ఉన్న సృజనాత్మకతను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులే న్యాయనిర్ణేతలుగా వ్యవహరించడం ఈ సైన్స్ ఫెయిర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లల ప్రతిభను ప్రత్యక్షంగా చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కోల కృష్ణస్వామి, రేగుల శ్రీకాంత్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అబాకస్‌లో కంఫర్ట్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, సెంటినరీకాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రం లోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో అత్యున్నత ప్రదర్శన కనబర్చారు. వీరిలో బి.హర్షిల్ (2వ), ఏం.ఖుషీ శ్రీరామ్ (2వ), ఫిజా ఫాతిమా (4వ), యు.అనన్య (5వ), సిహెచ్.అద్విక (5వ), కె.సంజన (5వ), ఏ.సాయిశ్రీ (4వ), పి.నిషిద (4వ), వై.నిత్య (2వ) అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారు. ఈ విద్యార్థులకు విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ వారు ప్రశంస పత్రాలు మరియు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, సౌమ్యలు,ఉపాధ్యాయులు అభినందించారు.



## చట్టాలపై అవగాహన అవసరం

**సూర్య, హుజురాబాద్**



ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరం అని డిసిహెచ్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు అనేక రక్షణలు కల్పిస్తుందని అన్నారు. చట్టాల పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రజలు వారి హక్కులకు నష్టం వాటిల్లదన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి,డాక్టర్ ప్రసాద్ రావు,పలువురు వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



ఈ నెల 17వ తేదిన జరగనున్న ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి శ్రీధర్, జిల్లా ఎన్నికల సహాయధికారిని, ఎంపిడివో తూర్పాటి సునీత, ఎంఈఓ బి.శ్రీనివాస్, టిఓటి టి.మాధవ రావు పాల్గొన్నారు.

## లిఫ్ట్ సబ్ స్టేషన్‌ను పరిశీలించిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**



మండలంలోని రాయపట్నం గోదావరి వద్ద ఉన్న లిఫ్ట్‌కు సంబంధించిన సబ్ స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటనపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. మంత్రి లిఫ్ట్ ప్రాంతాన్ని శుక్రవారం స్థానిక మండల నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జతో ఫోన్ ద్వారా సంప్రదించి, దొంగిలించిన కాపర్ స్థానంలో కొత్త సామగ్రి ఏర్పాటు కోసం అవసరమైన నిధులను వారం రోజుల్లోపే విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ దంపతులు ఎన్నికల్లో సంచలనం

### - నిమ్మపల్లిలో నాలుగు వార్డులు స్వీప్ చేసిన రెండు జంటలు

**సూర్య కోనరావుపేట**



నిమ్మపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరుదైన రాజకీయ సంచలనం నమోదైంది. ఏకంగా రెండు యువ దంపతులు కలిసి నాలుగు వార్డులను గెలుచుకుని గ్రామ రాజకీయాలకు కొత్త రంగు పోశారు.మానుక లావణ్య-రాజు జంట 3,4వ వార్డుల్లో విజయం సాధించగా, చీకటి సాహితి-మధు జంట 5,6వ వార్డుల్లో విజయడంక మోగించారు. ఇందులో లావణ్య, సాహితి ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం. రాజు, మధు మాత్రం ప్రత్యర్థులను ఓడించి తమ గెలుపును సొంతం చేసుకున్నారు.ఒక్క గ్రామంలో యువతకు ఇంత విశేషమైన మద్దతు లభించడం గ్రామస్తుల్లో ఆనందం నింపింది. నిమ్మపల్లిలో యువ దంపతుల విజయాలు ఇప్పుడు మండలమంతా చర్చనీయాంశంగా మారాయి.



### తాళ్ళ ధర్మారంలో సర్పంచ్ అభ్యర్థి

# చల్ల వినోద లక్ష్మణ్‌కు ఓటర్ల నిరాజనం

**- కత్తెర గుర్తు వైపు ఆకర్షితులవుతున్న ఓటర్లు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు**

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం సర్పంచ్ అభ్యర్థి చల్ల వినోద లక్ష్మణ్ కు ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న చల్ల వినోద లక్ష్మణ్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గ్రామంలో ఒకసారి వార్డు మెంబర్, ఒకసారి హనుమాన్ దేవాలయం ఛైర్మెన్‌గా పని చేసిన తన భర్త లక్ష్మణ్ సహకారంతో గ్రామంలో కని విని ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామస్థులకు వివరిస్తూ పలువురి మన్ననలు అందు కుంటున్నారు. గ్రామంలో కుల సంఘ భవనాల నిర్మాణం, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం పటిష్టంగా అమలు చేస్తానని, ముత్యాల పోచమ్మ గుడికి సిసి రోడ్డు నిర్మాణం చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. అరగుండాలకు బిటి రోడ్డు వేయించడమే తన లక్ష్యం అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో వాడ వాడలా ప్రచారంలో ఓటర్ల అభినందనలు అందుకుంటున్నారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగిడిన చల్ల వినోద లక్ష్మణ్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ గా బరిలో నిలిచారు. వారికి కత్తెర గుర్తు కేటాయించగా ఓటర్లు ఆ గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. నిరంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పరితపించే చల్ల వినోద లక్ష్మణ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు వారికి ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు పరితపిస్తున్న చల్ల వినోద లక్ష్మణ్‌కు రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# "సర్పంచ్"గా అవకాశం ఇస్తే... సేవకుడిగా పని చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి గూటం సమ్మిరెడ్డి**

**సూర్య, వీణవంక**




స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇవ్వండి... సేవకుడిగా పని చేస్తానని వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గూటం సమ్మిరెడ్డి అన్నారు. శుక్రవారం గూటం సమ్మిరెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, ఇంటింటికి మంచి నీటి సౌకర్యంతో పాటు గ్రామంలో మౌళిక వసతులు అన్ని కల్పిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. వృద్ధులకు పింఛన్లు, ప్రభుత్వం నుండి అందే పలు రకాల సంక్షేమ పథకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని మహిళలు, యువకులు, వృద్ధులు గ్రామంలోని




అన్ని కుల సంఘాల పెద్దల సహకారంతో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి కరీంనగర్ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# వరి కొయ్యలు కాల్చకుండా పొలంలోనే దున్నాలి

**- ఏడిఏ జి. సునీత**

**సూర్య, హుజురాబాద్**

వరి కోతలు పూర్తయిన తర్వాత పొలంలో ఉన్న వరి కొయ్యలను రైతులు కాల్చరాదని, వాటి వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు గూండా సునీత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల్ నర్సింగాపూర్‌లో రైతు గూడూరి స్వామి రెడ్డి పొలంలో వరి కొయ్యకళ్ళను కాల్చకుండా పొలంలోనే కలియ దున్నడం రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొయ్యకాల్లను కాల్చటం వల్ల వాతావరణ కాలుష్యమే కాకుండా నేల ఉత్పాదక సామర్థ్యాన్ని కూడా తగ్గించి నేల ఆరోగ్యానికి హాని కలిగే ఆస్కారం ఉంటుందని




అన్నారు. వరి కొయ్యకాల్లను నేలలో కలియ దున్నేముందు ఎస్ఎస్పీ లేదా వేస్ట్ డీ కంపోజర్ ను వేసి దున్నినట్లయితే వరి కొయ్యలు తొందరగా మురిగి సేంద్రీయ ఎరువుగా మారి సకాలంలో పంటకు అందే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు ఎరువులకయ్యే ఖర్చుని కొంత వరకు తగ్గించుకోవచ్చునని అన్నారు. పిఎస్బి కల్చర్ ను పొడి పెంటలో 7 రోజుల వరకు నీడ ప్రాంతంలో మాగనిచ్చి నాటు వేసే ముందు దమ్ములో దున్నినట్లయితే చౌడు సమస్యని తగ్గించి భూమిలో పేరుకుపోయి ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నిఖిల్ కుమార్, రైతులు గూడూరు మల్లారెడ్డి, గూడూరు లక్ష్మారెడ్డి, చైతన్య రెడ్డి, మాజీ సర్పంచులు వర్దెల్లి అన్నారావు, పల్లె వీరయ్య, రాజు, వెంకట రమణా రెడ్డి, సంజీవ రెడ్డి, నారాయణ రెడ్డి, రవీందర్, ఆరే రామచంద్రం, దాట్ల బజార్, కాటిపెల్లి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ నిబంధనల ఉల్లంఘనపై అధికారులు మౌనం

**- బీసీ సంక్షేమ సంఘం ఆగ్రహం**

**సూర్య కరీంనగర్**



నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న కార్పొరేట్ ఇంటర్ కళాశాలలపై ఇంటర్మీడియట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆరోపించారు. ముందస్తు ప్రవేశ పరీక్షలు నిర్వహించి, రెండు నెలలుగా అడ్మిషన్లు యదేచ్ఛగా తీసుకుంటున్న విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. అధికార పార్టీకి చెందిన కార్పొరేట్ కళాశాలకు అనుకూలంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదులను పక్కన పెడుతున్నారని అన్నారు. తన కళాశాలకు అడ్మిషన్లు పెరగాలనే ఉద్దేశంతో ఇతర కళాశాలలపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న అధికార పార్టీ నాయకుడిని కూడా ఆయన తప్పుబట్టారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ బోర్డు మేల్కొని నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**సూర్య కరీంనగర్**



జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్‌తో సమీక్షించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

## చామనపల్లి వార్డు సభ్యునిగా సాయి కృష్ణ యాదవ్ విజయం

**సూర్య కరీంనగర్**



చామనపల్లి గ్రామ పంచాయతీ 3వ వార్డు ఎన్నికల్లో బీఆర్ఎస్ యువ నాయకుడు సాయి కృష్ణ యాదవ్ తేలిక పాటి మెజారిటీతో విజయం సాధించారు. నాలుగు మంది అభ్యర్థులు పోటీ చేసిన ఈ ఎన్నికల్లో సాయి కృష్ణ యాదవ్ తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జెగ్గాని కనుకయ్యపై 8 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

## శాతవాహన అభివృద్ధి కొరకు 100కోట్ల ప్రతిపాదనలు

**సూర్య కరీంనగర్**




రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్‌తో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్య, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, ఈ ప్రయత్నంలో భాగంగా, శాతవాహన విశ్వవిద్యాలయానికి సుమారు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల విషయంలో, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు (డిపిఆర్), ప్రాధాన్యతా పనులను సమగ్ర ప్రతిపాదనలను తయారుచేయాలని సూచించారు. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ విశ్వవిద్యాలయానికి అవసరమైన నూతన భవన నిర్మాణాల కొరకు, అధునాతన పరిశోధనా ప్రయోగశాలల స్థాపన కొరకు, ఆట స్థలాల సౌకర్యాల అభివృద్ధి కొరకు ఓపెన్-ఎయిర్ ఆడిటోరియం నిర్మాణం, విశ్వవిద్యాలయం యొక్క కీలకమైన విద్యా లేదా మౌలిక సదుపాయాల అవసరాల కొరకు అతి తొందరలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పది రోజులలో సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలియజేశారు.

## గెలిచిన సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలం లోని గ్రామాలలో గెలిచిన సర్పంచ్ ల వద్దకే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వయంగా వెళ్లి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గత పది రోజులుగా ఎప్పటికప్పుడు వారి గెలుపుకోసం పాటుపడడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసే విధంగా కృషి చేసి సుడా నిధుల ద్వారా చేస్తున్న అభివృద్ధితో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి వారి గెలుపుకు సహకరించిన సుడా చైర్మన్‌కు సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచులతో పాటు ఇతర సర్పంచులను సైతం కలిసి వారిని శాలువాతో సత్కరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సుడా చైర్మన్ సన్మానం చేసిన వారిలో బోగొండ అయిలయ్య చామన్ పల్లి, కూర నరేష్ రెడ్డి చర్లభూత్కూర్, మోతె ప్రశాంత్ రెడ్డి దుబ్బపల్లి, గుర్రం సంధ్య తిరుపతి బహదూర్ ఖాన్ పేట్, బొద్దుల విజయలక్ష్మి ఫకీర్ పేట్, భాషవెని సరోజన మల్లేశం చేగుర్తి, వడ్లూరి అంజయ్య నల్లగుంట పల్లి, ఆకుల యాదగిరి తహర్ కొండాపూర్.



## అంగరంగా వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్‌లో శ్రీ పాదుకా మహా పీఠం నందు ద్వితీయ వార్షికోత్సవ అయ్యప్ప స్వామి దివ్య మహాపడి గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.

# నర్సక్కపేట గ్రామాన్ని మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం...

**- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం , ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తా.....**

**- నర్సక్క పేట మార్పు కోసం బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.. - సర్పంచ్ అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి.**

**సూర్య ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆ గ్రామ సర్పంచి అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముగిసిన నేపథ్యంలో నర్సక్క పేట గ్రామంలో బొల్ల రజిత రామచంద్ర రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిం చారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి, బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని బొల్ల రజిత రామచంద్రారెడ్డి కోరారు. పట్టభద్రురాలైన తనకు గ్రామ సమస్యలపై అవగాహన ఉందని, గ్రామ అభివృద్ధి , అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని రజిత తెలిపారు. సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా , అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొనసాగుతానని తెలిపారు. ప్రధానంగా రక్షిత మంచినీరు, అంతర్గత రోడ్లు, ప్రధాన




రహదారులు, మురికి కాలువలు , వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ , చెత్త కోసం డంపు యార్డ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ , స్మశాన వాటిక , అంగన్వాడి సెంటర్, ప్రజా ఆరోగ్య కేంద్రం, ఓపెన్ జిమ్ , క్రీడా ప్రాంగణం వంటి మౌలిక వసతుల ఏర్పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆమె హామీ ఇచ్చారు .అన్ని వర్గాల ప్రజలు, యువకులు, రైతులు, మహిళలు, వికలాంగులు, వృద్ధులు , నిరుపేద కుటుంబాలు , విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల అభివృద్ధి కోసం , ఆయా కుల వృత్తుల ఉపాధి కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో, రుణాలు ఇప్పించడానికి, ఆయా కులాల ప్రజలను ఆదుకోవడానికి తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. అలాగే గ్రామంలోని నిరుద్యోగ యువతకు, నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి ఉపాధి మార్గాలు కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా, ప్రజలందరి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు , ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మండలంలోనే నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని బొల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి, ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, 14వ తేదీ ఆదివారం రోజున జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు (క్రమ సంఖ్య 3) కు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బొల్ల రజిత రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా గ్రామ ఓటర్లను కోరారు.

# సర్పంచిగా అవకాశం ఇవ్వండి.

**- గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా - పెద్ద పాపయ్యపల్లి సర్పంచ్ అభ్యర్థి ముద్రవేన శంకర్**

**సూర్య, హుజూరాబాద్ రూరల్**

హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామ సర్పంచిగా తనకు అవకాశం ఇవ్వాలని, గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముద్రవేన శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... తాను రాజకీయాల్లోకి ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని, ప్రజలకు సేవ చేయడం వల్లనే తాను హుజూరాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ గా ఎంపికయ్యానని అన్నారు. రైతుగా గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు తనకు తెలుసు అని, గత 20 ఏళ్లుగా ప్రజలతో కలిసి పనిచేస్తూ వారి ఆదరాభిమానాలను పొందానని అన్నారు. నేను ప్రజలకు అందిస్తున్న సేవలను మెచ్చి గత ఐదు సంవత్సరాల క్రితం నా సతీమణి రమ ను 12వ వార్డు సభ్యురాలుగా గెలిపించారని అన్నారు. ప్రజల సహకారంతో సర్పంచిగా గెలిస్తే తాను గ్రామంలో ఉన్న కోతుల బెదదను కుక్కల బెదదను తీర్చడం జరుగుతుందని అన్నారు. వరంగల్ రోడ్డు నుండి గాంధీ విగ్రహం వరకు డబల్ రోడ్డు వేయించడం జరుగుతుందని తద్వారా గ్రామ ప్రజలకు రవాణా సులువు అవుతుందని అన్నారు. ఎల్లమ్మ చెరువును మోడల్ చెరువుగా మార్చి దాన్ని సుందరీ కరణ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ శివారులోని మంతెనపల్లికి డ్రైనేజీలు,అంతర్గత రోడ్లు,లైబ్రరీ,పేద విద్యార్థులకు ఆర్థికంగా



సహాయం చేస్తానని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తూ మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని, ప్రజల మన్ననలను పొందుతానని అన్నారు. తాను రాజకీయం కోసం సర్పంచి గా పోటీ చేయడం లేదని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాను పోటీకి దిగానని అన్నారు. గతంలో మాదిరిగా గ్రామ ప్రజలు తనకు సహకారం అందించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# పోతారంలో మల్యాల జ్యోతి శ్రీనివాస్‌కు పెరుగుతున్న ఆదరణ.

**- ఫుట్ బాల్ గుర్తువైపు ఓటర్ల చూపు. - గెలుపు ఖాయం అంటున్న రాజకీయ విశ్లేషకులు.**

**సూర్య, సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మల్యాల జ్యోతి శ్రీనివాస్ రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని చర్చ గ్రామంలో జోరుగా సాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకొని ఉంటూ ప్రజాసేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న జ్యోతి శ్రీనివాస్ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సారంగా పూర్ మండలంలోని మండలంలోని పోతారం గ్రామం జనరల్ మహిళ కేటాయించగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మల్యాల జ్యోతి సర్పంచ్ పదవి పోటీ పడుతున్నారు. పోతారం గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా అనే లక్ష్యంతో బరిలో నిలిచిన జ్యోతి శ్రీనివాస్ వాడ వాడల జనం నీరాజనం పలుకుతున్నారు. గ్రామంలోని మౌలిక వసతులు కల్పన కృషి చేయడంతో పాటు సిసి రోడ్ల నిర్మా ణం డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం శిథిలావ స్థలోని మరవత్తులు చేపట్టడం ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య మానవునికి అందే విధంగా పనిచేస్తానని వివరిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్న జ్యోతి శ్రీనివాస్ వైపే ఓటర్లు మొగ్గ చూపుతు న్నట్లు తెలుస్తోంది. మల్యాల జ్యోతి శ్రీనివాస్ రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే భారీ గెలుపుతో విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.





# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఆదర్శవంతమైన క్రమంగా తీర్చిదిద్దుతా

**- మోర నిర్మల**

**సూర్య తంగళ్ళపల్లి**



పద్మ నగర్ గ్రామంలో చివరి రోజు ప్రచారంలో భాగంగ మోర నిర్మల నరసయ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోర నిర్మల నరసయ్య మాట్లాడుతూ పద్మ నగర్ గ్రామంలో గత 25 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో రెండు పర్యాయాలు వార్డు మెంబర్ గా గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ వచ్చాను.గ్రామ మంచినీటి అవసరాల కోసం నేను వార్డ్ మెంబర్ గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని నిలదీయడంతో తన ప్రత్యేక నిధులనుండి రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఆ నిధులతో వాటర్ ట్యాంక్ ను నిర్మించడం జరిగింది.అదేవిధంగా మురికి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణము చేయించడం జరిగింది.మంచినీటి సౌకర్యాల కోసం ప్రజలకు పద్మనగర్ గ్రామంలో దాదాపుగా నాలుగు బోర్లను అప్పటి కాలంలో వేయించడం జరిగింది.కాబట్టి నేడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో మన గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను. నా గుర్తు బ్యాట్ గుర్తు .బ్యాలెట్ నెంబర్ 3 లోని బ్యాట్ నెంబర్ పై మీ అమూల్యమైన ఓటు గుర్తును వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# గత పాలకుల అభివృద్ధి ఆనవాళ్లు ఏవీ!

**- రాఘవపూర్ గ్రామానికి చేసింది శూన్యం**

**- మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవపూర్ గ్రామం గత పాలకుల వల్ల జరిగిన అభివృద్ధి లేదని, వాళ్లు చేసిన ఆనవాళ్లు కూడా లేవని మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆడెపు సౌందర్య ను గెలిపించాలని శుక్రవారం రాఘవపూర్ గ్రామ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గ్రామంలో రైతుల కోసం సహకార బ్యాంకు ఉండేదని, అప్పుడు అప్పన్నపేటకు తరలి వెళ్లిన గాని పట్టించుకునే వారే లేరని విమర్శించారు. అంతేకాకుండా ఒక సర్పంచ్ హయాంలో తన లబ్ధి కోసం ఏ గోదాములు అని అడగకుండానే అనుమతులు ఇచ్చారు. ఇప్పుడు సమీపంలోని ఇళ్లలోకి లక్ష పురుగులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉప సర్పంచ్ వలన గ్రామంలో అల్లర్లు జరిగేవి. గత ఐదేళ్లలో అభివృద్ధి చేసిన పనులు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సబ్సిటం గ్రామానికి తరలి వెళ్లే రైతు వేదికను ఎమ్మెల్యేతో కొట్లాడి రాఘవపూర్ గ్రామంలో నిర్మించామని అన్నారు. గత పాలకుల హయాంలో గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం కూడా చేపట్టలేదని, అలాగే రైతుల కోసం బైపాస్ రోడ్డు కూడా వేశామని అన్నారు. మీరు పాలించిన 20 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. చరిత్రను చింపితే చెరిగిపోదని అలాగే ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. గోడలకు వేసిన ప్రతులను చింపి వేస్తున్నారని, వాటిని చించి వేయడం వల్ల ప్రజల మనసులోని తన గుర్తులు చెరిపి వేయలేరని అన్నారు. గొల్లపల్లి గ్రామం కోసం తను అభివృద్ధి చేశానని, మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం కృషి చేస్తానని, వారు స్థలం చూపిస్తే వెంటనే ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.





# ఆరోగ్య సంరక్షణ హక్కులపై అవగాహన

**సూర్య కరీంనగర్**

అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో శుక్రవారం రోజున కరీంనగర్‌లోని ప్రభుత్వ మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి లో విస్తృత ఆరోగ్య సంరక్షణ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాన్య ప్రజలకు, ముఖ్యంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, సందర్శిస్తున్న వారికి, ఆరోగ్య సంరక్షణ హక్కులు, ప్రభుత్వ ఉచిత ఆరోగ్య పథకాలపై పూర్తి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ అన్నారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉండటం ఒక ప్రాథమిక హక్కు అని స్పష్టం




చేశారు. పేదరికం, లింగ వివక్ష లేదా మరే ఇతర కారణాల వల్ల ఆరోగ్య సేవలు అందకుండా పోకూడదని, అటువంటి వారికి న్యాయ సహాయం అందించడానికి లీగల్ న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ ఆరోగ్య పథకాల గురించి వాటిని పొందే విధానం గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా ఉచితంగా లభించే వైద్య సేవలు, ఆర్థిక సహాయం , మందుల వివరాలను తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లల సంరక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించే రోగులకు, వారి సహాయకులకు అవసరం ఉన్న న్యాయపరమైన సహాయం అందించేందుకు "హెల్త్‌కేర్ లీగల్ ఎయిడ్ క్లినిక్" అందుబాటులో ఉందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ హక్కుల పూర్తి సమాచారాన్ని ఆసుపత్రికి వచ్చే లబ్ధిదారులు తెలుసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ జీ. వీరారెడ్డి తెలియజేశారు. ఎం.సి.హెచ్ లో అందజేస్తున్న ఆరోగ్య స్కీములను ఆసుపత్రి ఆర్ ఎం ఓ నవీన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు టీబీఆఫీసర్ రవీందర్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ప్యానెల్ న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, యస్.వి.ఆర్. కృష్ణ, పెరుక రంగయ్య పటేల్, పారాలీగల్ వాలంటీర్లు గజ్జెల రవీందర్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలి

**సూర్య, సెంటినరీకాలనీ**

అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని కార్పొరేట్ (ఆర్ అండ్ డి) విభాగం జనరల్ మేనేజర్, రక్షణ కమిటీ కన్వీనర్ సిహెచ్. వెంకటరమణ, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు లు అన్నారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈ నెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-1 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ సిహెచ్.వెంకటరమణ, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ సి.హెచ్.వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం




వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రదానం చేశారు. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి పాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ రావుల పాపయ్య, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, తనిఖీ బృందం సభ్యులు కె.వెంకటేశ్వర రెడ్డి, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎస్.నర్సింగరావు, ఏ.భాస్కర్ రావు, డాక్టర్ మహిపాల్, యం.సాంబయ్య, టి.సత్య కిరణ్, బి.వెంకట్రామ్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# "స్వచ్ఛ ఏవం యు హరిత రేటింగ్"కు

# జిల్లా నుండి 8 పాఠశాలలు ఎంపిక

## - జిల్లా కలెక్టర్ అభినందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వచ్ఛ ఏవం యు హరిత విద్యాలయ రేటింగ్ లో జిల్లా నుండి 8 పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయి. ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లా పాఠశాలలు స్వచ్ఛ ఏవం హరిత రేటింగ్ కు ఎంపిక ఎందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ రేటింగ్ కోసం నిర్దేశించిన 6 కాంపోనెంట్లను పూర్తిగా అమలు చేసి ప్రతి విభాగంలో నూరు శాతం మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. అందుకు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో గ్రామీణ విభాగంలో 1. MPUPS కొండాపూర్, చిగురుమామిడి 2. MPUPS ఇస్లాంనగర్ UM, తిమ్మాపూర్ 3. MPUPS కాసారం, గంగాధర. 4. ZPHS ఒద్యారం, గంగాధర 5. ZPHS పచ్చునూర్, మనకొండూర్ 6. ZPHS అన్నారం, మనకొండూర్ 7. PMSHRI MPUPS ధర్మారం, జమ్మికుంట 8. GHS కుమ్మర్వాడి, కరీంనగర్ పాఠశాలలు ఎంపిక అయ్యాయి.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**సూర్య, ముత్తారం**



బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత. శుక్రవారం రోజునా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ర్యాంపు ప్రోగ్రాంలో భాగంగా వివో మీటింగ్, కుట్టు శిక్షణా కేంద్రంలోని స్వయం సహాయక సభ్యులకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం, వాటిని ప్రోత్సహించడం చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు. సమాజంలో బాల్యవివాహాలు నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యతను, ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక సామాజిక, ఆరోగ్యపరంగా కలిగే నష్టాలను దుష్ప్రభావాలను మహిళలకు వివరంగా తెలియజేశారు. బాల్య వివాహాలను అరికట్టడానికి ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098. మహిళల కోసం పనిచేసే 181 సఖి సెంటర్ సేవలు, లింగ వివక్షత గురించి మహిళలకి తెలియజేశారు. నశముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల మాట్లాడుతూ యువత మత్తుకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు ప్రభావ అంశంపై దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం స్వరూప రాణి, ఎం ఎస్ ప్రెసిడెంట్ శోభ, వివోలు ఓబిలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతో సమస్యల పరిష్కారం - వి. ప్రణవ్



**సూర్య, జమ్మికుంట రూరల్**

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ సమస్యల పరిష్కారాలు నెరవేర్చుతారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్-మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో గ్రామస్థులు ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగారం గ్రామంలోని అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని, హుజురాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం, ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని, స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, రాబో యే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ లో శ్రీ పాదుకా మహా పీఠం నందు ద్వితీయ వార్షికోత్సవ అయ్యప్ప స్వామి దివ్య మహాపడి గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. బ్రాహ్మ శ్రీ వేద పండితులు వెంకటేశ్వర శర్మ గురుస్వామి ల పర్యవేక్షణలో వేద మంత్రోచ్ఛారణలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు అయ్యప్ప స్వామికి పంచామృతాలు, గంధాభిషేకం, పన్నీరు, నారికేళ, కుంకుమ, బస్మాభిషేకాలు నిర్వహించారు. స్వామియే శరణమయ్యప్ప... శరణు శరణు... అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ భక్తుల నామస్మరణతో ఊరంత మారుమోగింది. ఈ మహా పడిపూజలో మండలం నుంచి అయ్యప్ప మాలధారణ దీక్షాపరులు పాల్గొని



అయ్యప్ప అనుగ్రహానికి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన గురు స్వాములు, అయ్యప్ప స్వాములతో పాటు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.

# ముత్తారం గ్రామ ప్రజల తీర్పును శిరసావహిస్తా..

## - ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమే

## - ముత్తారంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనేటి క్రిష్ణ

**సూర్య ముత్తారం**

ముత్తారం గ్రామ ప్రజల తీర్పును స్వీకరిస్తానని, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేననీ, ఓటమి చెందిన నిరంతరం మీ సేవలో ఉంటూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యువ నాయకుడు శ్రీను బాబు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూనేటి క్రిష్ణ అన్నారు. గురువారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో తనకు 813 ఓట్లు వేసిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపాడు. తనపై



నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం ఎంతో కష్టపడి కృషి చేశారని కొనియాడారు. కొన్ని కారణాలవల్ల ఓటమిపాలైనప్పటికీ, ఓటమి చెందడానికి కారణాలను విశ్లేషించి జరిగిన తప్పులను సరిదిద్దుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు మండల నాయకుల సహకారంతో పని చేస్తానని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీమల్ల తిరుమల్, గుడి కొండల్ రెడ్డి, అనుము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల లాంగ్ వాల్ గనిలో భద్రతా పక్షోత్సవాలు

**సూర్య, సెంటినరీకాలనీ**



సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 8 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న భద్రతా పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది. జీఎం ఎన్విరాన్మెంట్ , కమిటీ కన్వీనర్ బి.సైదులు నేతృత్వంలో తనిఖీ బృంద సభ్యులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరు భౌగోళికంగా, సాంకేతిక పరంగా విభిన్నమైన పరిస్థితుల్లో పని చేస్తున్నారని, అలాగే రక్షణతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరైన దిశలో వెళ్తున్నామని, అందుకు అధికారులు సూపర్వైజర్స్, ఉద్యోగులందరు అభినందనీయులని తెలిపారు. బి.సైదులు, జీఎం ఎన్విరాన్మెంట్ , కన్వీనర్ మాట్లాడుతూ రక్షణ అనేది అన్నివేళలా పాటించాలని , ప్రమాదాలన్నీ చాలా వరకు మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని కావున గనిలో పని చేసేటప్పుడు రక్షణ పట్ల ఎటువంటి నిర్లక్ష్యం పనికిరాదని సూచించారు. దీనిలో భాగంగా ఉద్యోగులు ప్రదర్శించిన బాహుబలి లఘునాటిక చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బండి సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జూపాక రాంచందర్ , కోట రవీందర్ రెడ్డి, గంగాధర్, శర్వన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురాం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కె.శంకర్, తనిఖీ బృందం సభ్యులు పాలడుగు శ్రీనివాస్, దేశాయ్, మేనేజర్ పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్ కమలాకర్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## 3వ విడత పోలింగ్ కు ఫ్లగ్ మార్చ్

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో జరగనున్న మూడవ విడత పోలింగ్ సందర్భంగా పోలీసులు భద్రత ఏర్పట్లను గురించి ర్యాలీ నిర్వహించినట్లు సీఐ రామ్ నరసింహారెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ సూచన మేరకు ధర్మపురి సర్కిల్ సీఐ రామ్ నరసింహారెడ్డి మరియు గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, గొల్లపల్లి సర్కిల్ సిబ్బంది తో కలిసి గొల్లపల్లి మరియు గుంజపడుగు గ్రామాలలో ఫ్లాగ్ మార్చి నిర్వహించడం జరిగింది. ప్రధాన వీధులు, పోలింగ్ కేంద్రాల వద్ద గస్తీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలందరూ ఎలక్షన్స్ నీ ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలనీ, ఓటు హక్కు నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్సై వెల్గటూర్ ఉదయ్ కుమార్ , ధర్మపురి మహేష్ , ఎస్సై బుగ్గారం సతీష్ , మరియు ధర్మపురి ఎస్సై 2 రవీందర్ కుమార్ మరియు సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ విద్యార్థి జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

**సూర్య కరీంనగర్**



విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని, వాటి ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ ప్రాంగణంలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి జాతీయస్థాయి పోటీ లకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహంతో పాటు వనరులు కల్పించాలని వారు చెప్పారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయని మరియు ఆ ప్రణాళికలో భాగంగా ఇటీవల కాలంలో ఆదిలాబాద్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి కే.స్వరన్, 10వ తరగతి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో రజత, కాంస్య పతకాలను గెలుచుకొని త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయం అని తెలుపుతూ విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి జాతీయస్థాయిలోనూ విజయఢంక మ్రోగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## ఢిల్లీ ఏఐసీసీ ఆఫీసు ముట్టడిలో పాల్గొన్న తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

### - బిసి నేతలను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

**సూర్య - సుల్తానాబాద్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ . కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బిసి సంఘం నేతలు ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయం ముట్టడించారు. దాదాపు 200 మంది బిసి నేతలను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి స్థానిక అక్బర్ రోడ్డు పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ తక్షణమే సర్పంచ్ ఎలక్షన్స్ రద్దు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని రాహుల్ గాంధీ తన హామీని నిలబెట్టుకోలేక తెలంగాణ ప్రజల్ని వంచిస్తున్నారని, ఓటు చోరీ అయిందని బిజెపి పార్టీని నిందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీటు చోరీ చేస్తుందని అన్నారు . రాహుల్ గాంధీ స్పందించి వెంటనే తెలంగాణలో సీటు చోరీని ఆపాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. బీసీ ఉద్యమ తొలి అమరుడు ఈశ్వర చారి సాక్షిగా 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు, ఆది మల్లేశం పటేల్, తాడూరి శ్రీమన్నారాయణ, కోమటిపల్లి రాజేందర్, నర్సింగోజు శ్రీనివాస్, అనంతయ్య, బాణ్లా అజయ్ అనురాధ , పద్మ, ప్రభు గౌడ్, లక్ష్మీ యాదవ్, మహేందర్, స్వరూప లతో పాటు పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికైన సర్పంచులకు ఘనంగా సన్మానం..

**సూర్య రామడుగు**



రామడుగు మండలం సర్పంచ్ ఎన్నికల్లో తిరుమలాపూర్ సర్పంచ్ గా మోదీ రవీందర్ కోరుటపల్లి సర్పంచ్ గా మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ పందికుంటపల్లి సర్పంచ్ దయ్యాల లత వీరయ్య కొక్కెరకుంట ఉపసర్పంచ్ మేముండ్ల కుమార్ పందికుంటపల్లి ఉపసర్పంచ్ వినోద్ వార్డ్ సభ్యులను రామడుగు బిజెపిఎన్నికల ఇంచార్జ్ జాడి బాల్ రెడ్డి మండల ఇంచార్జ్ సందీప్ కుమార్ లు మాట్లాడుతూ మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మద్దతు ద్వారా సర్పంచ్ ఎన్నికల్లో విజయం పొందిన సర్పంచులకు అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో ప్రధానినరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేక అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. నరేంద్ర మోది నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయడం వల్ల గ్రామాలకు చాలా వరకు అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది అన్నారు. ఉచిత బియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీరుతుందని, ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి దొరుకుతుందని కిషన్ సమ్మన్ నిధి ద్వారా సంవత్సరానికి 6000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నారు అన్నారు. ప్రజలంతా బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదరి నరేష్ ఎర్రోళ్ల ప్రశాంత్ ఆర్ టి డి ఉద్యోగులు బొంగోని పరశు రాములు కొత్తపల్లి మాజీ మండల అధ్యక్షులు కేంచే శేఖర్ అక్షయ్ శ్రీనివాస్, వరాల అనిల్ గుంట సంజీవ్ జాడి వంశీ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘా.

### - సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి

### - ఎన్నికల సందర్భంగా హెూల్‌సేల్ గా మద్యం అమ్మినా,కొన్నా కేసులు నమోదు.

### - ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నుండి 90 కేసుల్లో 1337 లీటర్ల అక్రమ మద్యం సీజ్.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి హెచ్చరించారు.ఎన్నికల సమయంలో హెూల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మినా,కొన్నా వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 90 కేసుల్లో 1337 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు వెల్లడించారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని,ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని, ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## గెలిచినా ఓడినా నా చూపు పేద ప్రజల వైపే.. నేను ప్రజల మనిషినే

**సూర్య, సెంటినరీకాలనీ**

కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గోకుల్ నగర్ కు చెందిన గోపు మల్లేష్ కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి సహాకారంతో 25 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. సుభాష్ నగర్ కు చెందిన మల్యాల అనసూర్య కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి సహకారంతో 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు, కుర్మ సంఘం అధ్యక్షుడు గోపు మహేందర్, దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క ప్రసాద్, నర్సింగం, రమేష్, అక్షిత్, హర్షవర్ధన్, శశి కుమార్, పొన్నం మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్

**సూర్య ఎండపల్లి వెల్గటూర్**

విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు జగిత్యాల లోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 30 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ అండ్ వేదిక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మన పాఠశాల నుంచి 4గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందిస్తూ శ్రీ చైతన్య అంటే కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యను అందించే పాఠశాల శ్రీ చైతన్య అని తెలిపారు.ఒక జిల్లా స్థాయిలో 30 పాఠశాలలు పాల్గొంటే 26 మంది పిల్లలు ఎంపిక అయితే అందులో మన పాఠశాల నుంచి 4 గురు విద్యార్థులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని తెలిపారు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉన్న విద్యార్థులతో



పోటీపడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం శ్రీ చైతన్య ఉపాధ్యాయుల బోధనకు నిదర్శనం అని తెలిపారు, మా ఉపాధ్యాయులకు బోధించిన అబాకస్ అండ్ వేదిక్ ట్రైనర్ సురేందర్ ను అభినందిస్తున్నానుఈ పోటీలో 500 మంది పాల్గొన్నారు, ఆ నలుగురికి కాకుండా ప్రతి పాఠశాలకు బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులలో మన 26 మంది పిల్లలు విజేతలుగా ఎంపికయ్యారు. వీరు జనవరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని అని విశ్వం ఎడ్యుటెక్ రీజనల్ హెడ్ వినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అల్లాల శ్రీనివాస్ రెడ్డి మరియు అజయ్ రెడ్డి ఎల్ఎల్బి మోటివేషన్ స్పీకర్ శ్రీహరి హాజరయ్యారు. డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల విద్యా, ఆరోగ్య అభివృద్ధి గురించి వివరించారు. అలాగే పిల్లల్లో గణితం అంటే ఎంతో భయం ఉంటుందని ఈ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకే కాకుండా గణితం అంటే భయం వీడి ఉన్నతంగ యెదిగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి,రాజేష్, సమత, వనజ, మమత, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితి, శిరీష, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, అనిత తల్లిదండ్రులు హాజరయ్యారు మరియు విశ్వం టీం సూరజ్ సాగర్, కిశోర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' కృష్ణవేణి విద్యాసంస్థలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి కృష్ణవేణి విద్యా సంస్థలకు చెందిన ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం కూరగాయల మార్కెట్ పై అడ్డగుంటపల్లిలోని స్కూల్ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరిఖని కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన నమూనా కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో నమూనా కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేసి విద్యార్థులతో కూరగాయలు అమ్మించడం, కొనిపించడం ద్వారా



వారికి ప్రత్యక్ష అనుభవం కలిగింది. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కూరగాయల మార్కెట్‌పై అవగాహన కల్పించడం ద్వారా తాజా కూరగాయల ప్రాముఖ్యత, రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేయడం వల్ల లాభాలు, రైతు బజార్ల విధానం, మార్కెట్‌లో దొరికే రకాలు, ధరల హెచ్చుతగ్గులు, ఆరోగ్యకరమైన ఆహారం ఎంచుకోవడం వంటి విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం తమ కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని గర్వంగా చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనడం కల్పించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

# జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌పై వడ్డీ రేటు వెంటనే ప్రకటించాలి

### - ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి మినహాయించబడుతున్న సాధారణ భవిష్య నిధి పై వడ్డీ రేటు వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శికి మెయిల్ ద్వారా వినతి పత్రం సమర్పించినట్లు ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు బైరం హరికిరణ్ , పాలెపు శివరామకృష్ణ తెలిపారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇంతవరకు కేవలం 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే వడ్డీ రేటు ప్రకటించడం వల్ల 2023 తర్వాత జిపిఎఫ్ స్లిప్పులు జనరేట్ కాకపోవడం వల్ల ఉద్యోగి భవన నిర్మాణ నిమిత్తం, పిల్లల చదువుల, పెళ్లిళ్ల నిమిత్తం



పార్ట్ ఫైనల్స్ బిల్లులు క్లెయిమ్ చేసుకోలేక పోతున్నారని, లోన్ కూడా తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ అయిన వారి యొక్క ఫైనల్ పేమెంట్స్ పూర్తిగా ఆగిపోవడం వల్ల వారు కూడా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఉద్యోగి జీతభత్యాల నుంచి మినహాయించు కుంటున్న సొమ్ము పై ఉద్యోగికి ఎలాంటి హక్కు, స్వేచ్ఛ లేకుండా పోవడం అత్యంత దారుణం అన్నారు . 2023బి24, 2024బి25 ఆర్థిక సంవత్సరాలకు గానూ వెంటనే వడ్డీ రేటు ప్రకటించాలని, జిపిఎఫ్ స్లిప్పులు అప్డేట్ చేయాలని, పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్ బిల్లులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వైద్య సేవలు పొందడం ప్రజల హక్కు

**- జగిత్యాలలో విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం**

**సూర్య జగిత్యాల**

ప్రజలందరూ తమ హక్కులను గుర్తించి వారికి కావలసిన వైద్య సదుపాయాలను పొందాలని జిల్లా లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు అన్నారు.శుక్రవారం స్థానిక మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన జరుపుకొనే విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవాన్ని జిల్లా లీగల్ అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇంటర్నేషనల్ యూనివర్సల్ హెల్త్ కవరేజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంజి కృష్ణమూర్తి,డి సి హెచ్ డాక్టర్ రామకృష్ణ,లీగల్ అడ్వైజర్ చంద్రమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆర్థిక ఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా చేయడమే ఈ ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలందరూ వారి యొక్క హక్కులను గుర్తించి వారికి కావలసిన వైద్య సదుపాయాలను పొందవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ ఏ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ లు డాక్టర్ శ్రీపతి, గైనకాలజిస్ట్ డాక్టర్ స్వరూప, ఎన్ హెచ్ ఎం డి పి ఓ రవీందర్, ఏ ఎం ఓ సత్యనారాయణ, హెచ్ ఈ వోలు శ్రీధర్, రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## 18వ తేదీన "వెల్ బేబీ షో" నిర్వహణ


**సూర్య సెంటినరీకాలనీ**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం -2 వ ఏరియా 8వ కాలనీ సెక్టార్-3 డిస్పెన్సరీలో చిన్నారుల కోసం ఈ నెల 18వ తేదీన "వెల్ బేబీ షో" ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సంస్థ ఉద్యోగులు తమ పిల్లలతో పాల్గొనాలని ఆర్జీ-2 అధికారప్రతినిధి అరవింద్ రావు (ఎజిఎం పర్సనల్) ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ షో లో.. హెల్త్ డాక్టర్, మరొక డాక్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి బేబీ కింగ్, బేబీ క్వీన్, ప్రిన్స్-1, ప్రిన్స్ -2, ప్రిన్సెస్-1, ప్రిన్సెస్-2 గా ఎంపిక చేస్తారని తెలిపారు. నిబంధనలు ఈ విధంగా ఉన్నాయి. ఆర్జీ-2 ఏరియా లోని సంస్థ ఉద్యోగస్థుల పిల్లలై ఉండాలని, ఒక సంవత్సరం నుండి 5 సంవత్సరాల వయస్సు మాత్రమే కలిగి ఉండాలని(డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకు రావాలి), టీకాలు వేయించిన కార్డ్ తీసుకోవాలని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి జట్టుకు క్రాంతి ఎంపిక

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సలువల క్రాంతి రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 15న రాజస్థాన్ లో జరిగే



అండర్-18 బాలబాలికల జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం తరుపున పాల్గొనే జట్టులో ఆడనున్నాడు. ఈమేరకు రాష్ట్ర స్థాయి జట్టు తరుపున జాతీయ స్థాయిలో పాల్గొనున్న క్రాంతిని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శి రాందాస్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజయ్య, అధ్యాపక బృందం అభినందించారు.

## నూతన సర్పంచ్ పాలకవర్గాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సత్కారం

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన పలు గ్రామాల సర్పంచులు, పాలక వర్గం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతనంగా గెలుపొందిన సర్పంచులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

## కాంగ్రెస్ గూటికి కొడుముంజ ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్

**- కండువాతో స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య,వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం కొడుముంజ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వేముల నాగరాజ్,మాజీ సర్పంచ్ పెద్ది నవీన్‌లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతనంగా ఎన్నికైన కొడుముంజ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి**

**సూర్య తంగళ్లపల్లి**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం రవాణా,విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,ఎన్నికల సమయం లో హోల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై,కొనుగోలు చేసిన వారిపై నిఘా కఠినతరం చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుం దనిఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 90 కేసుల్లో 1337 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని,ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని,ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## మోర లక్ష్మీ రాజంను భారీ మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి గ్రామంలో చివరి రోజు ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా మోర లక్ష్మీ రాజం ఎన్నికల ప్రచారం వాడవాడలా పెద్ద ఎత్తున జరిగింది. ఈ ప్రచారంలో భారీగా ప్రజలు పాల్గొన్నారు.